# ప్రజల పక్షాన ప్రజా జ్యోతి దినపత్రిక

**-ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం, యువనేత డా.వైభవ్ రెడ్డి**



వివరాలు 7లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 21, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10




# అక్రమ షెడ్ నిర్మాణాలపై పట్టింపేది..?

**-ఆదాయాన్ని కాపాడి సర్కిల్ అభివృద్ధికి దోహదపడాలి -సీపీఎం కార్యదర్శి ఎన్.సృజన**

మేడిపల్లి (ప్రజా జ్యోతి): బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ (10) లో ఏలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన అక్రమ షెడ్ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాదు పరిధి బోడుప్పల్ సర్కిల్ లోని పీర్జాదిగూడ పదవ డివిజన్ లో భారీ షెడ్ నిర్మాణం జీరో పర్మిషన్ తో చేపట్టారు ఇలా గ్రేటర్ కు రావాల్సిన ఆదాయం కాస్తా ప్రయివేట్ వ్యక్తుల జేబుల్లోకి వెళ్తుంది

వివరాల3లో..

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**-కళ్యాణ లక్ష్మి షాధీ ముబారక్ సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



చేవెళ్ల జనవరి 20(ప్రజా జ్యోతి): నిరుపేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో పాలన కొనసాగిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల షాబాద్ నవాబ్ పేట్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఒక కోటి 11,600 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యాదయ్య పంపిణీ చేశారు. అలాగే 38 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి కింద 15 లక్షల 93,500 రూపాల

వివరాల3లో..

## హరీష్‌రావు నిజాలు మాట్లాడితే నోటీసులు కేసులు పెడతారా

- ప్రశ్నిస్తే నోటీసులా అడిగితే కేసులా ఇదేనా మీ పాలన
- మహేశ్వరం ఎమ్మెల్యే ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి



## కంటోన్మెంట్ బోర్డు విలీనం అయ్యేంతవరకు పోరాటం ఆగదు

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



వివరాల5లో..

## జిహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశం

**-అడిషనల్ కమిషనర్ జి శ్రీజన ఐఏఎస్**

శేరిలింగంపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి): రివ్యూ మీటింగ్ శేరిలింగంపలి జోన్ మీటింగ్ హాల్ లో అడిషనల్ కమిషనర్ జి శ్రీజన




వివరాల4లో..

# ప్రగతి ఎనక్లేవ్ పార్కుల అభివృద్ధిపై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలన

**శేరిలింగంపల్లి,జనవరి 20 (ప్రజాజ్యోతి):** మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎనక్లేవ్ కాలనీలో ఉన్న పార్కులో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలసి పర్యటించి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... ప్రగతి ఎనక్లేవ్ కాలనీ లోని పార్కును స్థానికులు, వృద్ధులు, పిల్లలు వినియోగించుకునేలా సౌకర్యవంతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ పరిశీలన చేపట్టినట్లు ఆయన తెలిపారు, పార్కులో వాకింగ్ ట్రాక్, బెంచీలు, లైటింగ్ సదుపాయాలు,గ్రీనరీ అభివృద్ధి, పిల్లల ఆటపరికరాలు త్వరలోనే ఏర్పాటు చేయాలని అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది అని, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్ ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీలోని పార్కు అభివృద్ధి వల్ల ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంతో పాటు కాలనీ అందాన్ని కూడా పెంచుతుందని కార్పొరేటర్ శ్రీకాంత పేర్కొన్నారు. పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతోలి అవసరమైన నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించేలా సంబంధిత అధికారులతో



సమన్వయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సమ్మెట ప్రసాద్, కేఎలచవతీతీచన్ స్వామి,హనుమయ్య చౌదరి, రాజేంద్ర ప్రసాద్, నరసింహ రెడ్డి, వీరఆంజనేయులు,నరసింహ రావు నాయుడు, ప్రతాప్ రెడ్డి,నరేష్ నాయక్,శివ ముదిరాజ్,స్థానిక నాయకులు,జిహెచచవతీతీచంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్‌రావు నిజాలు మాట్లాడితే నోటీసులు కేసులు పెడతారా

**- ప్రశ్నిస్తే నోటీసులా అడిగితే కేసులా ఇదేనా మీ పాలన**

**- మహేశ్వరం ఎమ్మెల్యే ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం, జనవరి 20,(ప్రజా జ్యోతి)** హరీష్ రావు నిజాలు మాట్లాడితే నోటీసులు కేసులు పెడతారా అని మహేశ్వరం ఎమ్మెల్యే ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఇబ్బంది పెడుతున్నామంటూ నటిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అసలు మోసం బయటపడిందని అన్నారు. హరీష్ రావు నిజాలు మాట్లాడగానే నోటీసులు, కేసులు, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ప్రశ్నిస్తే నోటీసులాఅడిగితే కేసులా ఇదేనా మీ పాలన అని ప్రశ్నించారు. మీ ప్రభుత్వ మంత్రులే మీ హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌లపై కేసులు పెట్టిరాక్షసానందం పొందాలని చూస్తున్నారని అన్నారుకానీ తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రశ్నించే కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరినీ వేధిస్తున్నారు . అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనిజంగా నిజాయితీ ఉంటే భయ మెం దుకు అన్నారు. సు ప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపిం చండి కుంభకో ణం జరిగిం దా ఎలా జరి గింది, తెలంగా ణ ప్రజల కు స్ప ష్టంగా చె ప్పం డిఇ లాంటి నోటీసులకు మా నాయ కులు మా కార్యకర్తలు సిద్ధ ంగా ఉన్నా రని తెలం గా ణ ప్రజలు అన్నీ గుర్తుపెట్టుకు ంటారు. సమ యం వచ్చేసరికి తీర్పు కూడా ఇస్తారని అన్నారు.



# కుట్రలు, కేసులతో బీఆర్ఎస్ పోరాటాన్ని ఆపలేరు: రవీందర్ యాదవ్

**సింగరేణి కుంభకోణం బయటపెట్టినందుకే హరీష్‌రావుకు సిట్ నోటీసులు**

**కుంభకోణాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు**

**హామీలు అమలు చెయ్యలేక డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు**

**మాజీ మంత్రి హరీష్‌రావు వెంట యావత్ తెలంగాణ సమాజం ఉంది**

**రాష్ట్రప్రభుత్వ కుంభకోణాల పై సిట్ వెయ్యాలని డిమాండ్**

**హరీష్‌రావు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు**

**శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం**



**శేరిలింగంపల్లి,జనవరి 20 (ప్రజాజ్యోతి):** సింగరేణి బొగ్గు గనుల కాంట్రాక్ట్ కుంభకోణం బయటపెట్టినందుకే హరీష్ రావుకు సిట్ నోటీసులు ఇచ్చింది అని శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆరచవతీతీచస్ పార్టీ సీనియర్ లీడర్ చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు. రెండేళ్ల నుంచి మంత్రులు అనేక కుంభకోణాలకు పాలపడుతున్నారని ఆరోపించారు. కుంభకోణాలను ఎప్పటికప్పుడు బయటపడుతూనే ఉంటామని వెల్లడించారు. బీ ఆర్ ఎస్ పార్టీ శాసన సభ వేదికగా, ప్రజా క్షేత్రంలో బయట పెడుతుంటే కేసులు పెడుతున్నారని చెప్పారు. ఒకసారి కాళేశ్వరం కేసు అని, ఇంకో సారి ఈ కార్ రెస్ అని , మరోసారి విద్యుత్ కేసు అని విచారణ పేరుతో పిలుస్తున్నారని మండిపడ్డారు. ఎన్ని సార్లు నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హామీలను నిలదీస్తూనే ఉంటామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో దండుపాళ్యం ముఠా ప్రభుత్వాన్ని నడిపిస్తుందని విమర్శలు చేశారు. సమ్మక్క సారక్క టెండర్ల విషయంలో మంత్రుల మధ్య కొట్లాట జరిగిందన్నారు. పారిశ్రామిక భూములను రేవంత్ రెడ్డి బంధువులకు అప్పగిస్తు న్నారని చెప్పారు. హ్యామ్ రోడ్ల పేరుతో కుంభకోణం జరగబోతుందని ఆరోపించారు. రూ. 1600 కోట్ల విలువైన బొగ్గు గనుల కాంటాక్ట్ విషయంలోనే ముఖ్యమ ంత్రి, మంత్రులకు మధ్య గొడవలు జరిగాయాన్నది జగమెరిగిన సత్యం అన్నారు. రోజుకొక కుంభకోణాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ కుంభకోణాల పై సిట్ వెయ్యాలని డిమా ండ్ చేశారు. టీవీ సీరియల్ లా రోజుకో కేసు పేరుతో డ్రామా నడిపిస్తున్నారని చిర్రా రవీందర్ యాదవ్ మండిపడ్డారు. తాము ప్రశ్నిస్తుంటే మా పై కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత డైవర్షన్ పాలిటిక్స్ చేసిన రేవంత్ రెడ్డి అవినీతి బయట పడుతూనే ఉంటుందన్నారు. ప్రజలకు కోసం జైలుకు వెళ్ళిన వ్యక్తి హరీష్ రావు అని కొనియాడారు. కేసీఆర్ సైనికులం మేము భయపడమని చెప్పారు. హరీష్ రావు వెంట యావత్ తెలంగాణ సమాజం ఉందని, సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చిన హరీష్ రావు పై కావాలని నోటీసులు ఇచ్చారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చెయ్యలేక డైవర్ట్ పాలిటిక్స్ చేస్తూ వస్తున్నారు అని మండిపడ్డారు. ప్రజల కోసం మాట్లాడుతున్న హరీష్ రావు పై కేసులు పెడుతున్నారుని, అవినీతికి పాల్పడుతున్న రేవంత్ రెడ్డి పైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎన్ని కుట్రలు చేసిన హరీష్ రావు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. ప్రజా పాలన పేరుతో కేసులు పెడుతున్నారని, ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చెయ్యకుండా డైవర్ట్ పాలిటిక్స్ చేస్తూ కాలం వెళ్లదిస్తున్నారని మండిపడ్డారు. నైని బొగ్గు టెండర్ తో పాటుగా రేవంత్ రెడ్డి బావమరిది టెండర్ రద్దు చేయాలని హరీష్ రావు మాట్లాడడం జరిగిందని, బాధ్యత గల ప్రభుత్వం ఐతే సమాధానం చెప్పాలి అన్నారు. సమాధానం చెప్పకుండా రాత్రికి రాత్రే హరీష్ రావుకు నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను అంతే ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. ఆడలేక మద్దేల దరువు అన్నట్లు ప్రభుత్వం తీరు ఉందని చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు. ప్రభుత్వం చేసిన అవినీతి కప్పి పుచ్చుకునేందుకు ఈ డ్రామాని మొదలు పెట్టారని, కుట్రలు, కేసులతో బీఆరచవతీతీచస్ నేతలను ఆపలేరని చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు.

# పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల బిల్లులకై ఎమ్మెల్యేకు వినతి



**తలకొండపల్లి జనవరి20 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు తలకొండపల్లి మండలంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. మండల వ్యాప్తంగా నిరుపేదలకు 606 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించగా అందులో 179 ఇండ్లు ఎల్-3 ఉన్నాయి. ఈ 179 ఇందిరమ్మ ఇండ్లలో 12 మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి నిరాకరించినట్లు అధికారులు చెప్పారు. మండల వ్యాప్తంగా ఎల్- 3లో ఉన్న 167 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నప్పటికీ బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో తలకొండపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్ గట్ల కేశవరెడ్డి స్థానిక నాయకులతో కలిసి? మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి పెండింగ్?లో ఉన్న ఎల్- 3 ఇందిరమ్మ ఇండ్లు బిల్లులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్-3లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు బిల్లులు రాక లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నట్లు గట్ల కేశవరెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే బిల్లులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి ఎల్-3 లో నిలిచిన ఇందిరమ్మ బిల్లులు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. ఈ విషయం పట్ల ఎమ్మెల్యేకు గట్ల కేశవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,లింగరావుపల్లి గ్రామ వార్డు సభ్యులు సురేందర్ రెడ్డి,జలంధర్ రెడ్డి తదితరులున్నారు.

# కల్వకుర్తిని జిల్లా చేస్తూ గట్టుఇప్పలపల్లిని మండలం చేయాలని డిమాండ్



**తలకొండపల్లి జనవరి20 (ప్రజాజ్యోతి):** కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటించి గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలని గ్రామబీఆర్ఎస్‌నాయ కులు మంగళవారం డిమాండ్ చేసారు. గట్టుఇప్పలపల్లి గ్రామంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గతంలో 2,3 దఫాలుగా రిలే నిరాహార దీక్షలు,వివిధ రకాల నిరసనలు వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. గతం ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కూడా గట్టుఇప్పలపల్లిని మండలం చేయాలని వినతిపత్రం అందజేసినట్లు వారు పేర్కొన్నారు. గతంలో కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి చేసి,పాద యాత్ర ద్వారా కలెక్టర్,ఆర్డీఓ,ఎమ్మార్వోతో పాటు అప్పటి సంబందిత ఎంపీ,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,జిల్లా మంత్రులు,ఇన్ చార్జ్ మంత్రులకు విన్నపం చేసినట్లు సమావేశంలో పేర్కొన్నారు. రెండు సంవత్సరాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కల్వకుర్తిలో జరిగిన సభలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్,ఆమనగల్ పట్టణంలో బీఆర్ఎస్ కార్య నిర్వాహక అద్యక్షుడు కేటీఆర్ కూడా మళ్లీ అధికారంలోకి వస్తే మండలం ప్రకటిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారని ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి కూడా గట్టుఇప్పలపల్లిని మండలం చేయాలని పలుమార్లు వినతిపత్రం అందించామని అన్నారు. కల్వకుర్తి ప్రాంత వాసి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయినందున ఇప్పటికైనా ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే చొరవ తీసుకుని గట్టుఇప్పలపల్లిని మండలం చేయాలని దీనితొ పాటుగా కల్వకుర్తిని జిల్లా కేంద్రం చేయాలని వారు డిమాండ్ చేశారు. కల్వకుర్తిని జిల్లాగా,గట్టుఇప్పలపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయని పక్షంలో బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు,ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఆరఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,బీఆర్ఎస్‌గ్రామ అద్యక్షుడు ఏదుల రాజు, ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య,నాయకులు మండల కృష్ణయ్య,శరత్ చంద్ర శర్మ,ఆంజనేయులు గౌడ్,బోల్లి కృష్ణ,కోండల్ వాల్మీకి ,ఇట్యాల రవీందర్,జోలం లింగం,ఈదమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సిఐ సత్యనారాయణ
- బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- సర్పంచ్ సంగేం చైతన్య
- నానక్ నగర్ లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం



**యాచారం, జనవరి 20 (ప్రజాజ్యోతి):** ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నానక్ నగర్ లో సైబర్ నేరాలు, బ్యాంకు సదుపాయాలపై సమావేశం నిర్వహించారు. సమావేశానికి గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సిఐ సత్యనారాయణ, ఇండియన్ బ్యాంక్ మేనేజర్, ఎస్పై వంశి, సర్పంచ్ సంగం చైతన్య పాల్గొన్నారు. సీఐ సత్యనారాయణ సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టు, ఆన్లైన్ మోసాలపై వివరించారు ఏదైనా సమాచారం కోసం 1930కి లేదా 100 కి కాల్ చేయాలనీ సూచించారు. ఇండియన్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ 18 నుండి70 ఏళ్ల వారు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ద్వారా రూ. 20 చెల్లిస్తే ప్రమాదవసత్తు ఆక్సిడెంట్ లో చనిపోయిన వ్యక్తి నామినికి రూ. 2లక్షలు బ్యాంకు ద్వారా నామినీకి చెల్లిస్తారని చెప్పారు. 18నుండి 50ఏళ్ల వారు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా రూ. 436 చెల్లిస్తే జబ్బు బారిన పడి చనిపోయిన వారికి రూ. 2లక్షల నామినికి చెల్లిస్తారని చెప్పారు. సర్పంచ్ సంగేమ్ చైతన్య మాట్లాడుతూ బ్యాంకు సేవలను అందరు వినియోగించుకొని ఈకేవైసీ తప్పకుండ చేయించుకోవాలని చెప్పారు. సైబర్ నేరల బారిన ఎవ్వరు పడకూడదు అని చెప్పారు. బీసీ సంఘం ఇబ్రహీంపట్నం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ గ్రామంలో బీమ చెల్లించడం ద్వారా భరోసాగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఎస్పై వంశీ, వార్డు సభ్యులు, మహిళా సంఘ నాయకులు, కౌన్సిలర్ వెంకటేష్, బర్ల మల్లేష్ యాదవ్, రఫియా తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్ బికే రాజశేఖర్ రెడ్డిని సన్మానించిన మారం వెంకట్



**శేరిలింగంపల్లి, (జనవరి 20 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారానగర్ లో తుల్జా భవాని అమ్మవారి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బికె రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు మారం వెంకట్ గుప్త ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆలయ అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బచ్చు శ్రీనివాస్ గుప్త నూకల వీరేందర్ గుప్త నటరాజ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిబ్బందికి గాగుల్స్ అందజేత: గజరావు భూపాల్ జాయింట్ సిపి ట్రాఫిక్



**శేరిలింగంపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్, మంగళవారం సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సైబ రాబాద్ పోలీస్ కమీషనరేట్ లో గాగుల్స్ అందజేశారు. రోడ్లపై విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి కాలుష్యం, ఎండ నుంచి రక్షణ కోసం గాగుల్స్ అందజేశామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు ఆరోగ్యంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంత రావు, మా దాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి, కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ సబ్ ఇన్ స్పెక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తూ అక్రమ వెంచర్ ఏర్పాటు

- వెంచర్ పేరు మారుస్తూ అక్రమ వెంచర్ ప్రారంభించడం ఎందుకు
- ప్లాట్లు కొని మోసపోవద్దని గద్దగూటి పెద్ద ఎల్లయ్య కుటుంబ సభ్యుల హెచ్చరిక



**మహేశ్వరం, జనవరి 20, (ప్రజా జ్యోతి)** రైతులను మోసం చేస్తూ అక్రమ వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని ప్లాట్లు కొని మోసపోవద్దని గద్దగూటి పెద్ద ఎల్లయ్య కుటుంబ సభ్యులు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో రైతులను మోసం చేస్తూ, ప్రొటెక్టెడ్ టెనెన్సీ పి టి భూములపై అక్రమంగా వెంచర్ నిర్మాణం జరుగుతోందని రైతులు గద్దగూటి కుటుంబ సభ్యులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ వెంచర్?లో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దని వారు స్పష్టంగా హెచ్చరిస్తున్నారు. పీటి హక్కులు ఇంకా చట్టపరంగా పరిష్కారం కాని భూముల్లో, రైతుల అనుమతి లేకుండా ప్లాట్లుగా విభజించి విక్రయాలు చేసేందుకుప్రయత్నాలుజరుగుతున్నాయని తెలిపారు. ఈ అక్రమ వెంచర్ను తక్షణమే నిలిపివేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మహేశ్వరం ఎమ్మార్వో. అలాగే ఆర్డీవో పోలీస్ స్టేషన్ లో కంప్లీట్ ఇవ్వడం జరిగింది. కంప్లీట్ ఇచ్చి మూడు నెలలు అయినా రెవెన్యూ వివిధ శాఖల అధికారులు ఎలాంటి స్పందన లేకపోవడంతో రైతులకు మోసం చేస్తూ వెంచర్ పేరు మార్చి రైతులపై అక్రమంగా కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పుతున్నారు. ఈ వెంచర్ లో ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి మాకు న్యాయం చేస్తారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల సహకారంతోనే అక్రమ నిర్మాణాలు రైతుల ఆరోపణల ప్రకారం, రెవెన్యూ అధికారులు ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల సహకారంతోనే ఈ అక్రమ వెంచర్ నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వ కాస్ర, పహాణిల రికార్డులను పక్కనపెట్టి, భూమి విస్తీర్ణం పెరిగినా సరే ఏ రికార్డులు పరిశీలించకుండా కళ్ళు మూసుకొని అనుమతులు ఇస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. సర్వే నంబర్ 377లో భూమి విస్తీర్ణం పెరిగినా చర్యలు లేవు సర్వే నంబర్ 377లో పూర్వ కాస్ర, పహాణిలా రికార్డుల ప్రకారం భూమి విస్తీర్ణం 19.07 గుంటలు మాత్రమే కాగా, ప్రస్తుతం అది 23.21 గుంటలుగా పెరిగినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వెంచర్ అనుమతులు ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వెంచర్ పేరు మారుస్తూ అక్రమ వెంచర్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం గతంలో ప్రజలను గందరగోళానికి గురిచేస్తూ, ప్రభుత్వ అధికారులు కోర్టులను తప్పుదారి పట్టించేందుకు ఈ భూమిలో కాంక్రీట్ ఇన్ఫ్రా, జెబి ఇన్ఫ్రా పేర్లతో అక్రమ నిర్మాణాలు ప్రారంభించారని, ఇప్పుడు అదే భూమిలో భువన్ ఇన్ఫ్రా అనే కొత్త పేరుతో మళ్లీ అక్రమ వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలకు ప్రయత్నం జరుగుతోందని రైతులు తెలిపారు. పి టి రైతుల సమస్య పరిష్కారం అయ్యాకే వెంచర్ పనులు ఇప్పటికైనా అసలైన ప్రొటెక్టెడ్ టెనెన్సీ రైతుల సమస్య పూర్తిగా పరిష్కారం అయిన తర్వాత మాత్రమే వెంచర్ పనులు ప్రారంభించాలని రైతులు స్పష్టం చేశారు. రైతుల హక్కులను కాపాడాలని, అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని వారు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు స్పందించి, రెవెన్యూ రికార్డులు చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గద్దగూటి పెద్ద ఎల్లయ్య వారసులు మహేందర్, హరికృష్ణ, నరేష్, సరమ్మా, యాదమ్మ, మున్నమ్మ తదితరులు పాల్గొన్నారు..

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- కళ్యాణ లక్ష్మి షాధీ ముబారక్ సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే





**చేవెళ్ల జనవరి 20(ప్రజా జ్యోతి):** నిరు పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో పాలన కొనసాగిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల షాబాద్ నవాబ్ పేట్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఒక కోటి 11,600 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యాదయ్య పంపిణీ చేశారు. అలాగే 38 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి కింద 15 లక్షల 93,500 రూపాల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద యువతుల వివాహాలకు కల్యాణ లక్ష్మి గొప్ప పథకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. నిరుపేద ప్రజల కు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపకరిస్తుందన్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నానని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎస్సిఎస్ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, రావులపల్లి సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, ఎల్లయ్య, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, రమేష్ గౌడ్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ నరేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, ఎమ్మార్వో కృష్ణయ్య సంబంధిత అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్ నిర్మాణాలపై పట్టింపేది..?

- ఆదాయాన్ని కాపాడి సర్కిల్ అభివృద్ధికి దోహదపడాలి
- సీపీఎం కార్యదర్శి ఎన్.సృజన

**మేడిపల్లి (ప్రజా జ్యోతి):** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ (10) లో ఏలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన అక్రమ షెడ్ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్. సృజన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాదు పరిధి బోడుప్పల్ సర్కిల్ లోని పీర్జాదిగూడ పదవ డివిజన్ లో భారీ షెడ్ నిర్మాణం జీరో పర్మిషన్ తో చేపట్టారు ఇలా గ్రేటర్ కు రావాల్సిన ఆదాయం కాస్తా ప్రయివేట్ వ్యక్తుల జేబుల్లోకి వెళ్తుంది ఇలా అయితే ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలు ఏలా అందుతాయో అధికారులే సమాధానం ఇవ్వాలని కోరారు. ఇప్పటికైన సదరు షెడ్ నిర్మాణం పై దర్యాప్తు జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోని సర్కిల్ ఆదాయానికి గండిపడకుండా చూడాలని సూచించారు.



# జిహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశం

## - అడిషనల్ కమిషనర్ జి శ్రీజన ఐఏఎస్







**శేరిలింగంపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి):** రివ్యూ మీటింగ్ శేరిలింగంపలి జోన్ మీటింగ్ హాల్ లో అడిషనల్ కమిషనర్ జి శ్రీజన ఐఏఎస్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యంగా ఇంటి ఇంటి చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటి నుంచి నేరుగా చెత్త తీసుకునే కార్యక్రమాన్ని ఇంకా విజయవంతం చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ లో భాగంగా ప్రతి షాపు యజమాని ఆటో డ్రైవర్ కు చెత్త ఇచ్చే విధంగా చేయాలని లేనిచో పెనాల్టీ విధించాలి అని నిర్ణయించారు మరియు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని సూచించారు. ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుద్ధ్య చర్యలే అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ప్రధానంగా పరిశుభ్రత చర్యలను ఏలా చేయాలో సూచించారు. ఈ సందర్భంగా జి శ్రీజన ఐఏఎస్ మాట్లాడుతూ... ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా ఉన్నందున ఆ స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలు తొలగించాలని, ఫ్లై ఓవర్‌లపై మట్టి ఇసుక ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని, లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాలన్నారు. ప్రతి షాపు కమర్షియల్ ఏరియా దుకాణాలలో డస్ట్ బిన్ ఏర్పాటు చేయాలి లేనిచో పెనాల్టీ పడుతుంది అని ప్రతి దుకాణం కి తెలియచేయమని చెప్పారు, ఈ మీటింగ్ లో మూడు జోన్స్ కి సంబధించిన జోనల్ కమిషనర్ం హేమంత్ ఐఏఎస్ శేరిలింగంపలీ జోన్, అపూర్వ చౌహాన్ ఐఏఎస్ కూకట్పల్లి జోన్, సందీప్ కుమార్ ఐఏఎస్ కుత్బుల్లాపూర్ జోన్ మరియు అని జోన్స్ కి సంబంధించిన ఆల్ డిప్యూటీ కమిషనరులు, ఆల్ డిఈ, సంస్,రాంకీ సిబంది ఉన్నారు.

# కంటోన్మెంట్ ప్రజలకు కృతజ్ఞతలు

## -- అభివృద్ధిపై నా నిబద్ధత కొనసాగుతుంది

## -- బానుక నర్మద మల్లికార్జున్

**బోయిన్ పల్లి, జనవరి 20. (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని సమస్త ప్రజలకు నా హృదయపూర్వక అభివందనాలు. ఈ సందర్భంగా నాకు రెండోసారి నామినేటెడ్ మెంబర్?గా గడువు పొడిగింపు మంజూరు చేసిన భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం పట్ల నా కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. ముఖ్యంగా నా పనితనాన్ని గుర్తించి, ప్రజలతో నేను కొనసాగిస్తున్న సానుకూల సంబంధాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ అవకాశాన్ని కల్పించిన గౌరవనీయులు, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పార్టీ అధిష్ఠానం మార్గదర్శకత్వంతో, సీనియర్ నాయకుల ఆశీర్వాదాలతో, పార్టీ కార్యకర్తల అహర్నిశల కృషితో పాటు కంటోన్మెంట్ పరిధిలోని కాలనీలు, బస్తీలు, స్లమ్‌ల ప్రజల సహకారం, అలాగే కంటోన్మెంట్ బోర్డు అధికారులు, సిబ్బంది సహాయంతో గత పది నెలల కాలంలో సుమారు రూ. 15 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయగలిగాను .రానున్న కాలంలో కంటోన్మెంట్ పరిధిలోని ఎనిమిది వార్డులలో అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడమే నా ప్రధాన లక్ష్యం. ఇందుకోసం ప్రతిపాదితంగా ఉన్న రూ. 303 కోట్ల నిధులను సమర్థవంతంగా వినియో గించి, కంటోన్మెంట్‌ను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నా ను. ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని ఎల్లప్పుడూ గౌరవిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉం టూ, నిబద్ధతతో, నిజాయితీతో, అంకితభావంతో సేవ చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను.

# వీబీ జీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలి

## - మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించారు

## - డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి



**చేవెళ్ల జనవరి 20(ప్రజా జ్యోతి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే వీబీ జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని పునరుద్ధరించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ మీనాక్షి నటరాజన్ పిలుపుమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకాన్ని నిరసిస్తూ చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు రెవెన్యూ పరిధిలోని వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్?, రంగారెడ్డి జిల్లా మాజీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, టీపిసిసి ఉపాధ్యక్షులు వేణు గౌడ్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించాలని బిజెపి చేస్తున్న కుట్రకు నిరసనగా ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకు ముందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ.... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ గ్రామ పంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ చట్టాన్ని గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ఈ చట్టం ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రమాదకరమైన విధానం మార్పులను పూర్తిగా తిరస్కరిస్తున్నామని తెలిపారు. వీబీ జీ రామ్ జీ చట్టంతో నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుందని అన్నారు. కనీస వేతనాల కన్నా తక్కువ చెల్లించి కూలీలను దోపిడీ చేసే అవకాశాలు ఉన్నాయని సూచించారు. కార్మికులపై నిర్బంధంతో కూలీల బలవంతపు వసూలు పెరుగుతాయన్నారు. మహిళల ఉపాధి అవకాశాలు తగ్గుతాయన్నారు. వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేసి, ఎంజిఎనచవతీతీచరచవతీతీచజిఎస్ పేదల కడుపు నింపే పథకాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, సర్దార్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రచార సంఘటన్ అధ్యక్షుడు రాచమల్ల సిద్దేశ్వర్, ఉదయ్ మోహన్ రెడ్డి, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, తిప్పని రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ నియోజకవర్గ అధ్యక్షులు పెంటారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మద్దూరి మల్లేష్, శంకర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మాణిక్యం, పొట్ట ప్రశాంత్, రామ్ రెడ్డి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, హనీఫ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, రాఘవరెడ్డి, ఆలూరు గ్రామ మాజీ సర్పంచ్ అనంత రాములు, రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జోన్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలసిన ఏనుగుల తిరుపతి



**బోయిన్ పల్లి, జనవరి 20. ప్రజా జ్యోతి** మల్కాజిగిరి జోన్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ పరిధిలోని పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు .అదేవిధంగా పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు లేఖ ద్వారా రాజరాజేశ్వరి టౌన్‌షిప్, ఓల్డ్ బోయినిపల్లి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. గత 20 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని విఠల్ ఎంక్లేవ్ ప్రాంతంలోని రోడ్లు, డ్రైనేజీ, వెలగని వీధి దీపాలు, దోమల సమస్య, బొయిని చెరువు దుర్గంధం తదితర అంశాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, నల్లొల్ల శేఖర్, మహేష్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల అందజేత ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్ పల్లి, జనవరి 20. ప్రజా జ్యోతి:** నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండలం లోని 62 కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీ గణేష్ మంగళవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తిరుమలగిరి తహసీల్దార్ బిక్షపతి తో కలిసి అందజేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడుతూ పేదింటి కుటుంబాలు ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలు కావద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా వివాహం చేసిన ప్రతి పేద కుటుంబానికి 1,00,116/- లను అందజేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మరింత త్వరగా మంజూరు అవుతున్నాయని, ప్రజలు ఇది గమనించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందజేసి పేద ప్రజల ఇళ్లల్లో ప్రతిరోజు పండుగ జరిగేలా కృషి చేస్తుందని చెప్పారు.

## రాంగ్ రూట్లో వెళ్లి డీసీఎంకు ఢీకొని వ్యక్తి మృతి



**చేవెళ్ల జనవరి 20(ప్రజా జ్యోతి):** రాంగ్ రూట్లో వెళ్లి డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన విశ్వకర్మ అభిషేక్ తండ్రి వీరయ్య వికారాబాద్ నుండి చేవెళ్ల వైపు స్కూటీపై వెళ్తున్న క్రమంలో ఆలూరు గేట్ సమీపంలో రాంగ్ రూట్లోకి వెళ్లి ఎదురుగా వస్తున్న డీసీఎంకు ఢీకొనడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బి.కృష్ణ యాదవ్ ఎస్.వి.ఎస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యానగర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.ప్రభు గారిని నూతన సంవత్సర శుభాకాంక్షలు**



రాష్ట్రంలో హయ్యర్ ఎడ్యుకేషన్ అభివృద్ధికి టి జి వో సంఘం తోడ్పడుతుందని తెలిపారు. కళాశాల సిబ్బందితో కలిసి టి.జి.వో అసోసియేషన్ హైద్రాబాద్ జిల్లా క్యాలెండర్లను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో టి జి వో హైద్రాబాద్ జిల్లా సభ్యులు కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి డాక్టర్ క్రొత్త విద్యాసాగర్, ఆర్గనైసింగ్ కార్యదర్శి డాక్టర్. కుమార్, కాలేజీ బాధ్యులు డాక్టర్. ఎల్. మహేష్, డాక్టర్. లావణ్య, డాక్టర్. డాక్టర్. కె. తిరుపతయ్యా, డాక్టర్. లవీన మంజులత, డాక్టర్. రమాదేవి వి. సంతోషి, డాక్టర్, అ-నసూర్య, డాక్టర్. మల్లికార్జున్, లైబ్రేరియన్ వి. సురేష్ మరియు కాలేజి టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొనారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి జనవరి20 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ 12వ వార్డు సభ్యులు గాదే రేణురెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం గ్రామంలో అభిమానులు,నాయకుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను రేణురెడ్డితో కట్ చేయించారు. అనంతరం నాయకులు శాలువాతో సన్మానించి రేణురెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,గ్రామ మాజీ ఉపసర్పంచ్ చంద్రమౌళి,5వ వార్డ్ మెంబర్ కోల శీను,మట్ట అంజయ్య,సొప్పరి శీను,జక్కుల మల్లేష్,మాజీ వార్డు సభ్యులు ఏదుల. మహేష్ నరేందర్ గౌడ్,నాయకులు భరత్ రెడ్డి,జాంగిర్,వరుణ్ రాజ్,మహేష్,పవన్ వాల్మీకి,చింటూ,దుబ్బ అంజనేయులు,రైమద్,రాజురామ్ రెడ్డి,అంజన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు విలీనం అయ్యేంతవరకు పోరాటం ఆగదు

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**




**బోయిన్ పల్లి, జనవరి 20. ప్రజా జ్యోతి:** కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలనే డిమాండ్‌తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కార్ఖానాలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నుంచి రిలే నిరహార దీక్ష ప్రారంభించారు. ఉదయం సర్వమత ప్రార్థనల అనంతరం ప్రజలు, నాయకులతో కలిసి ఆయన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాటాడుతూ, నామినేటెడ్ వ్యవస్థతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ కంటోన్మెంట్ అభివృద్ధిని అడ్డుకుంటున్న బీజేపీ ప్రభుత్వం వెంటనే విలీన ప్రక్రియ ప్రారంభిం చాల న్నారు. కంటోన్మెంట్ కేంద్రం చేతిలో ఉంటే అభివృద్ధి శూన్యమని, కార్పొరేషన్‌లో విలీనం అయితే అభివృద్ధి మిన్నగా ఉంటుందని స్పష్టం చేశారు. అవసరమైతే ఢిల్లీ జంత ర్‌మంతర్ వద్ద ధర్నా చేసైనా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హెచ్చరిం చారు . కం టోన్మెంట్ ప్రజల ఓట్లతో ఎంపీ అయిన ఈటెల రాజేందర్ విలీనంపై కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మొదటి రోజు దీక్షకు కాంగ్రెస్ మాజీ పీసీసీ అధ్యక్షు లు వి. హన్మంతరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు, తెలంగాణ ఉద్యమకారుడు ఏపూరి సోమన్న హాజరై సంఘీభావం తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు విలీ నం అయ్యేంతవరకు తన పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. ఈ దీక్షలో పలువురు నాయకులు, మేధావులు, కుల సంఘాలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ప్రజల సమస్యలపై మాటలు కాదు చర్యలు కావాలి

**- బానుక నర్మద మల్లికార్జున్**




**బోయిన్ పల్లి, జనవరి 20. ప్రజా జ్యోతి:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రజలపై ఉన్న ప్రేమను మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రజలకు 4--5 రోజులకు ఒకసారి మాత్రమే మంచినీటి సరఫరా జరుగుతోందని, ఈ కీలక సమస్యను పక్కన పెట్టి దర్నాల పేరుతో రాజకీయం చేయడం సరికాదని ఆమె విమర్శించారు. నిజంగా ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే హెఎంం డబ్ల్యూ ఎస్ ఎస్ బి కార్యాలయం వద్ద దర్నా చేయాలని సూచించారు . ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో రోడ్డు వెడల్పు, ఆస్తుల నష్టంపై ఇప్పటివరకు స్పష్టత లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ప్రజల తరఫున హెచ్ఎండిఏ వద్ద దర్నా చేసి స్పష్టత తీసుకురావాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్?కు రావలసిన సుమారు రూ. 100 కోట్ల టిపిటి బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేయాలని ఎమ్మెల్యే కి సవాల్ విసిరారు. ప్రజా ప్రతినిధులపై అవమానకర వ్యాఖ్యలు తగవని, మాటలతో కాదు --పనులతో ప్రజలకు సేవ చేయడమే ప్రజా ప్రతినిధుల బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడాకారుల క్రీడా నైపుణ్యాలకు వేదిక సీఎం కప్ క్రీడలు

- ఎంపీడీవో రాధారాణి
- సీఎం కప్ క్రీడలు, రోడ్డు నియమాలపై సమావేశం
- ఈనెల 28 నుంచి 31 వరకు మండలస్థాయి సీఎం కప్ క్రీడలు
- భద్రతకు ప్రాధాన్యత, రోడ్డు నియామాలపై ప్రతిజ్ఞ




**యాచారం జనవరి 20 (ప్రజా జ్యోతి):** మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో రాధా రాణి ఆధ్వర్యంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు, రోడ్డు నియమాలు, మైనర్ల డ్రైవింగ్ పై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ నెల 28 నుంచి 31 వరకు మండల స్థాయి సీఎం కప్ క్రీడలు జరగనున్నట్లు తెలిపారు. క్రీడా నైపుణ్యాలకు వేదిక కానున్న సీఎం కప్ క్రీడల్లో ఆయా గ్రామాల నుంచి ఆసక్తి కలిగిన క్రీడాకారులంతా పాల్గొనాలని ఎంపీడీవో కోరారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అవుతారని చెప్పారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా వాహనాలు నడపడంపై జరిగే పరిణామాలపై పోలీసులు పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా రహదారుల్లో ప్రయాణికులకు అవరోధంగా మారడంతో పాటు ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఉంటాయన్నారు. ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు దారితీస్తాయని చెప్పారు. నియంత్రణ కోల్పోయి వాహనాలు నడిచేటప్పుడు వెనుక కుటుంబ సభ్యులు ఉన్నారన్న సంగతి గుర్తుంచుకోవాలన్నారు. ప్రయాణంలో హెల్మెట్, సీటు బెల్టు ధరించడం అత్యంత ఆవశ్యకమని వాటిని ధరించడం భారం కాదని భద్రతగా భావించాలన్నారు. ప్రధానంగా మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల 18 ఏళ్ల పిల్లలకు మానసిక పరిపక్వత తక్కువగా ఉండడంతో వాహనాలు నియంత్రించలేక మైనర్లు ప్రమాదాల బారిన పడుతున్నారని చెప్పారు. మైనర్లకు వాహనాలు ఇస్తే జరిమానాలు విధించడంతోపాటు కేసులు నమోదు చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని చెప్పారు. అత్యధికంగా యువకులు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నట్లు చెప్పారు. 'రోడ్డు నియమాలను పాటిస్తాం – భద్రతకు ప్రాధాన్యత ఇస్తాం' అంటూ ప్రతిజ్ఞ ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీఓ శ్రీలత, సిఐ నందీశ్వర్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# నేడు కొరింతకుంటలో సెరికల్చర్ రీసోర్స్ సెంటర్ ప్రారంభం

**- ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించనున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**తలకొండపల్లి జనవరి20 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని కోరింతకుంట తాండాలో నేడు మంగళవారం ఉదయం 11;00 గంటలకు సెరికల్చర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై నాయకులతో కలిసి ఈ సెంటర్‌ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి హార్టికల్చర్ మరియు సెరికల్చర్ కమిషనర్ యస్మిన్ భాష,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,జాతీయ మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి,తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,సెరికల్చర్ జైన్ డైరెక్టర్ లత,జిల్లా డిహెచచవతీతీచసచవతీతీచ సురేష్ నాయక్,జిల్లా ఏడి నాగరత్నం హాజరవుతారని గ్రామ సర్పంచ్ సరోజా రవీందర్ తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్‌లు వివిధ గ్రామాల నాయకులు,యువకులు హాజరై విజయవంతం చేయాలని సర్పంచ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# హిందువులంతా ఐక్యంగా ఉండాలి

## --పిల్లలలో భక్తి నింపాలి

## ---శ్రీ అభినవోద్దండ విద్యాశంకరభారతీ స్వామి

**బోయినపల్లి, జనవరి 20 (ప్రజాజ్యోతి):** హిందువులంతా ఐక్యంగా ఉండాలని, పిల్లలలో చిన్ననాటి నుంచే భక్తి, సంస్కారాలు నింపాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు, ప్రస్తుత పీఠాధిపతి శ్రీ అభినవోద్దండ విద్యాశంకరభారతీ స్వామి అన్నారు. ఆడపిల్లలు సంప్రదాయ విలువలను పాటించేలా తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. బోయినపల్లి భవన్ ఎన్?క్లేవ్ కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయంలో జరుగుతున్న 28వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రెండో రోజు స్వామివారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తత్వశాస్త్రం, వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, భాగవతం వంటి గ్రంథాలపై భక్తులకు అవగాహన కల్పిస్తూ, ధర్మం, సంస్కృతి, ఆధ్యాత్మిక సాధనను నిత్య జీవితంలో ఎలా అనుసరించాలో మార్గదర్శనం చేశారు. ఆలయ సందర్శనలు, పూజా విధానాలు, యజ్ఞయాగాల నిర్వహణపై కూడా స్వామివారు ప్రవచనం చేశారు. అనంతరం అష్టోత్తర శత కలశాభిషేకం, మంగళహారతులు



నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. సాయంత్రం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం గణేశ వాహన సేవ, బలిప్రధానం, పూర్ణాహుతి, శివపార్వతుల కల్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో జితేందర్ సరిన్, సంపత్ రాజ్ జైన్, నరసింహ రావు, సత్తయ్య, దుర్గా రెడ్డి తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

# కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి



**షాబాద్ జనవరి 20 (ప్రజాజ్యోతి)** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన అన్న కుమారుడు షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆయనకు పార్టీ శ్రేణులు తో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మానవత్వం ఉన్న నాయకుడు నరేందర్ రెడ్డి అని తెలిపారు ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన అర్ధరాత్రి వచ్చి సమస్యలకు చర్యలు తీసుకునే మనస్తత్వం కలిగిన వ్యక్తి నరేందర్ రెడ్డి అని ఆయన కొనియాడారు అందరితో కలుపుగోలుగా ఉంటూ అందరి మన్ననలు పొందిన వ్యక్తి నరేందర్ రెడ్డి అని తెలిపారు ఆయనతోపాటు షాబాద్ మండలం దీ=ూ నాయకులు నరసింహ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ రాజేందర్ గౌడ్ ఇమ్రాన్ శేఖర్ రెడ్డి నర్సింగరావు నర్సింలు తదితరులు ఉన్నారు

# రోడ్డుకు ఇరువైపులా ముళ్ళపోదల తొలగింపు



**తలకొండపల్లి జనవరి20 (ప్రజాజ్యోతి):** గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటామని జంగారెడ్డిపల్లి సర్పంచ్ దాసరి మల్లేష్ అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామం నుండి మెదక్ పల్లి మరియు ఖానాపూర్ వరకు రోడ్డుకు విస్తరించుకున్న ముళ్లపోదల్లను జేసిబి సహాయంతో జంగారెడ్డిపల్లి సర్పంచ్ నాయకులతో కలిసి మంగళవారం తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు .గ్రామ అభివృద్ధి మా లక్ష్యంగా గత పది సంవత్సరాల నుండి రోడ్డుకు అడ్డంగా విస్తరించిన చెట్లను పోదల్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు గురికాకుండా ఉండడానికి రోడ్డు మూలమలుపుల కాడ వాహనాలకు రాకపోకలకు యాక్సిడెంట్లు జరగకుండా చూసే ందుకు ఇట్టి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా ఉండాలని జెసిబి సహాయంతో చెట్లను తొలగిస్తూ రోడ్డుకు విస్తరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేష్ తో పాటు ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి మంజుల,వార్డు సభ్యులు శేఖర్ గౌడ్,శ్రీశైలం గౌడ్,యాదయ్య,కేశవులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే ఆహ్వానం అందజేత



**తలకొండపల్లి జనవరి20 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 23,24,25,తేదీలలో నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. మంగళవారం బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి,తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్,ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహాలకు ఆలయ నిర్వహకులు తుమ్మ నరసింహ,పురుషోత్తం,బండి పాండు,బ్యాగరి రాములు,తుమ్మ కృష్ణయ్య,తుమ్మ నరసింహ, నాగరాజులు కలిసి మంగళవారం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి,మల్లేష,పవన్ వాల్మీకి,తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు నాలుగు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

**కుత్బుల్లాపూర్ జనవరి 20(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన చాపల లక్ష్మి, గుడ్డి భారతమ్మ, డి దేవి, రఫియా బేగం, బిరిదర్ సునీత, ఆవుల తిరు మలేష గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఈరోజు తన నివాసం వద్ద నాలుగు లక్షల రూపాయల సిఎంఆరచవతీతీచఫ్ చెక్కులు పంపిణి చేశారు.. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజక వర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు.. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆరచవతీతీచఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, చాంద్



పాషా, కృష్ణ యాదవ్, నర్సింగరావు, గుబ్బల రమణ, గుమస్తా మధుసూ దన్, జహంగీర్, బలరాం, ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సంతోష్ గుప్తా, చోటు, బురాన్, నాగలక్ష్మి, శోభ, ధరణి మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# బాబు జగ్జీవన్ రామ్‌ను అవమానించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

## -ఎమ్మార్పీఎస్ డిమాండ్



**బోయిన్ పల్లి, జనవరి 20. ప్రజా జ్యోతి:** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని లక్ష్మీనగర్‌లో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన దీక్ష ఫ్లెక్సీలో బాబు జగ్జీవన్ రామ్ ఫోటోను ఉంచకపోవడం దళితులను, మాదిగలను అవమానించడమేనని నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇటిక శ్రీ కేషన్ మాదిగ మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడిని నిర్లక్ష్యం చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. ఎమ్మెల్యేపై తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అజిత్ కళ్యాణ్ ,వాల్మ కి, ఎ.ఎల్. ఆనంద్, మంద మధుకర్, బాబేందర్, ప్రవీణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ కబడి పోటీల్లో ద్వితీయ బహుమతి గెలుపొందిన రావిరాల జడ్ పి హెచ్ ఎస్ అమ్మాయిలు

## - గెలుపొందిన విద్యార్థులను అభినందించిన

## - రావిరాల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు

**మహేశ్వరం, జనవరి 20, (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో ముఖ్యమంత్రి కప్పు కబడ్డీ పోటీలలో దాదాపు 30 ప్రభుత్వం పాఠశాలలు పాల్గొన్నాయి ఈ పోటీలో రావిరాల ప్రభుత్వ గర్ల్స్ పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కబడి పోటీలో రావిరాల ప్రభుత్వ పాఠశాల మహిళా విద్యార్థులు పాల్గొని ద్వితీయ బహుమతి గెలుపొందారు. ఈ సందర్భంగా రావిరాల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా కబడ్డీ పోటీలో గెలుపొందేందుకు కృషి చేసిన కోచ్ ని కూడా అభినందించారు.



# ప్రజల పక్షాన ప్రజా జ్యోతి దినపత్రిక

**- ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం, యువనేత డా. వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల, జనవరి 20 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కే. ఎస్. రత్నం, బీజేపీ యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో ప్రజా జ్యోతి దినపత్రిక కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అనతి కాలంలోనే చేవెళ్ల ప్రాంత ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమని తెలిపారు. ప్రతి అక్షరం ప్రజల కోసం అనే నినాదాన్ని నిజం చేస్తూ భవిష్యత్తులో ప్రజా జ్యోతి దినపత్రిక మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షకు జంపన ప్రతాప్ మద్దతు




**బోయిన్ పల్లి, జనవరి 20. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డును గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేయాలనే డిమాండ్‌తో కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఖర్కానా అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రార ంభించిన రిలే నిరాహార దీక్షకు విశేష స్పందన లభిస్తోంది. ఈ దీక్ష శిబిరాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సందర్శించి, దీక్షలో పాల్గొంటున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, కంటోన్మెంట్ బోర్డు విలీనంపై ప్రజల్లో తీవ్ర ఆవేదన ఉందని, దీక్షకు అన్ని వర్గాల నుంచి మంచి మద్దతు లభిస్తోందని అన్నారు. ప్రజల హక్కుల సాధన కోసం చేపట్టిన ఈ పోరాటం విజ యవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, కరణ్ సింగ్, రాజేష్ యాదవ్?తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**-- జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్**



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 20( ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ నోడల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వపి ్ంచి, ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మెటీరియల్ సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ఎన్నికల సిబ్బంది నియామకం, ప్రవర్తన నియమావళి అమలు, అభ్యర్థుల ఖర్చుల పర్యవేక్షణ, రాజకీయ ప్రక టనలపై మీడియా సర్టిఫికేషన్, సోషల్ మీడియా మానిటరింగ్ తదితర అంశాలపై సంబంధిత నోడల్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఎక్కడా అలసత్వం వహించకుండా ఎన్నికల నియమ నిబంధనలను క్షుణ్ణంగా పాటించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**- కళ్యాణలక్ష్మీ, షాధీముభారక్ చెక్కుల పంపిణీ.**

**- పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.**

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**





**మొయినాబాద్, జనవరి 20 (ప్రజా జ్యోతి)** మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మొయినాబాద్ మండల కేంద్రంలోని రైతువేధికలో అర్హులైనా లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాధీముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యు హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైనా ప్రతి ఒక్కరూ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. ప్రభుత్వం పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్, స్థానిక ఎమ్మార్వో తహసీల్దార్, ఎంపీడీవో సంధ్య, రంగారెడ్డి జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజు, మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్ ఖాన్, కనకమామిడి గ్రామ సర్పంచ్ అంతిరెడ్డి శ్రీదివ్య మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బాకారం జాగిర్ గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు బంది అనిల్ ముదిరాజ్, రాధిక రాఘవరెడ్డి, కొండకల రవి, మాడి దినేష్ రెడ్డి, కొండకళ్ళ స్వాతి మహేందర్, ఉపేందర్ యాదవ్, నాగేశ్వర్ రెడ్డి, నాయకులు చాకలి రాజు, బాలరాజ్, ఆలూరు సత్యనారాయణ, విష్ణు, భాగం సిద్ధేష్, బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రంజాన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి**



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 20( ప్రజా జ్యోతి):** రంజాన్ మాసాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్?లో ముస్లిం మత పెద్దలు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 18 నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని మసీదులు, ఈద్గాల్లో త్రాగునీరు, పారిశుధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రార్థనా స్థలాల పరిసరాల్లో శుభ్రత చర్యలు చేపట్టాలని, నమాజ్ సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. రంజాన్ పర్వదినం రోజు మెడికల్ సదుపాయాలు కల్పించాలని డీఎంహెచ్‌వోకు, శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికా రులకు సూచించారు. రంజాన్ మాసాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని ముస్లిం ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో స్వర్ణకుమారి, డీఎస్‌వో సుదర్శన్, తహసిల్దార్లు, తాండూర్, పరిగి, వికారాబాద్, కోడంగల్ మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం..

**- పోలీస్ సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యత: కోడంగల్‌లో మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్**



**కోడంగల్ జనవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ :** పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగి ఆరోగ్యం శాఖకు, వారి కుటుంబానికి ఎంతో విలువైనదని వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఐపీఎస్ తెలుపుతూ కేవలం జిల్లా కేంద్రానికే పరిమితం కాకుండా, అన్నీ పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించే సిబ్బందికి కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలనే సదుద్దేశంతో, జిల్లా పోలీస్ యంత్రాంగం మరియు జిల్లా పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు పరిగి సబ్ డివిజన్ మరియు తాండూర్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు, హోం గార్డ్స్ అధికారులకు కోడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన "మెగా ఉచిత వైద్య శిబిరాన్ని" జిల్లాఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జరిగిన శిబిరానికి కొనసాగింపుగా 2వ రోజు పరిగి, తాండూర్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది, అధికారులు, హోం గార్డులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులైన యశోద, మ్యాక్స్ విషన్, శ్రీ సాయి డెంటల్ మరియు ప్రభుత్వ వైద్య నిపుణులను నేరుగా కోడంగల్ తీసుకువచ్చి, సిబ్బందికి జనరల్ చెకప్ ఈ ఎన్ టి కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, కంటి మరియు దంత వైద్య పరీక్షలను అత్యాధునిక పరికరాలతో నిర్వహించారు. శిబిరాన్ని సందర్శించి, వైద్య పరీక్షలు చేయించుకుంటున్న సిబ్బందితో ఎస్పీ మాట్లాడి అనంతరం ఎస్పీ ఇట్టి కార్యక్రమం లో మాట్లాడుతూ "పోలీసుల జీవితం నిత్యం సవాళ్లతో, సమయాభావంతో కూడుకున్నది. ఈ క్రమంలో చాలామంది తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. చిన్న చిన్న అనారోగ్య సమస్యలే భవిష్యత్తులో పెద్ద ముప్పుగా మారకముందే, ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి. క్షేత్ర స్థాయిలో పనిచేసే కానిస్టేబుల్ నుండి అధికారి వరకు అందరూ శారీరకంగా, మానసికంగ దృఢంగా ఉంటేనే ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలరు" అని తెలిపినారు. సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడు ముందు వంసలో ఉంటాము అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో ఈసి?జి ( ఈ సి జి ), 2ఐ ఎకో, రాండమ్ బ్లడ్ షుగర్ ( ఆర్ బి ఎస్ ), బీపీ, బి ఎం ఐ వంటి నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింది. మరియు అవసరమైన వారికి ఉచిత మందుల పంపిణీతో పాటు, తదుపరి చికిత్స కోసం స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా రిఫరల్ సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రవీందర్ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ యాదయ్య, పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి , తాండూర్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, కరణ్ కోట్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, కొడంగల్ గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ చంద్ర ప్రియా, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ ఆశోక్, పరిగి, కొడంగల్ డివిజన్ ల ఎస్?ఐలు, పోలీస్ సిబ్బంది, హోం గార్డ్స్ అధికారులు, మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లు వెంకటేష్, సంజయ్ వివేక్, డ్రగ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, డ్రగిస్ట్ ఉ కెమిస్ట్ ఇంచార్జ్ శ్రీనివాస్ మరియు వారి బృందాన్ని ఎస్పీ గారు ప్రత్యేకంగా సత్కరించారు. తమ కుటుంబాల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు పోలీస్ సిబ్బంది ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో ప్రవేశాలకు వెబ్ సైట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 20(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తుల నమోదు వెబ్ సైట్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మంగళవారం ప్రారంభించారు. కలెక్టర్ ఛాంబర్?లో రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వెబ్ సైట్ ను ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ, ఐదవ తరగతి తోపాటు ఇంటర్ మొదటి సంవత్సరం చదవదలచిన విద్యార్థులు tgmreistelangana.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పాఠశాలలు, కళాశాలల్లో ఆధునిక మౌలిక వసతులతో పాటు ఐఐటి, జేఈఈ, నీట్, ఎంసెట్, క్లాట్, యూపీ ఎస్సీ, ఎన్డీఏ వంటి పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని మైనారిటీ, మైనారిటేతర విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ఛార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుధీర్, అకాడమీ కోఆర్డినేటర్ జహీర్, మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఫాతిమ, తాండూర్ ప్రిన్సిపాల్ వినోద్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

# కోడంగల్‌లో పోలీసులకు మెగా ఉచిత వైద్య శిబిరం

## -పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే మా ప్రాధాన్యత
## -జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,






**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 20(ప్రజా జ్యోతి):** పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తెలిపారు. జిల్లా పోలీస్ యంత్రాంగం తో పాటు జిల్లా పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్?లో పరిగి, తాండూర్ సబ్ డివిజన్లకు చెందిన పోలీస్ సిబ్బంది, హోం గార్డులు వారి కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ శిబిరంలో యశోద, మ్యాక్స్ విజన్, శ్రీ సాయి డెంటల్ ఆసుపత్రులతో పాటు ప్రభుత్వ వైద్య నిపుణులు పాల్గొని జనరల్ చెకప్, ఈఎన్టి, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, కంటి,దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసీజీ, 2డీ ఎకో, బీపీ, రాండమ్ బ్లడ్ షుగర్, బీఎంఐ వంటి పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి ఉచిత మందుల తో పాటు రిఫరల్ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, పోలీసుల విధులు సవాళ్లతో కూడుకున్నవని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డిప్యూటీ డీఎంహెచచవతీతీచ రవీందర్ రెడ్డి, పరిగి, తాండూర్ డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, హోం గార్డులు పాల్గొన్నారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లు, వైద్య బృందాన్ని ఎస్పీ సత్కరించారు. పోలీస్ సిబ్బంది తమ కుటుంబాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించండి

## -సుఖాంతవంతమైన ప్రయాణం చేయండి
## -వాహనదారులకు ప్రయాణికులకు అవగాహన కల్పించిన పోలీసులు
## -ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే ఇబ్బందులు తప్పవు
## -తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్య





**పెద్దేముల్ జనవరి 20 ప్రజా జ్యోతి : –** రోడ్డు భద్రత నియమాలు పాటించి సుఖాంతమైన ప్రయాణం చేయాలని తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్య వాహనదారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలను పురస్కరించుకొని తాండూరు విలియమూన్ చౌరస్తా పెద్దేముల్ ప్రధాన రోడ్డు మార్గంలో వివిధ రకాల వాహనదారులకు తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య సూచనలు చేశారు. అలాగే తాండూర్ పట్టణ ఎసచవతీతీచ, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనదారులను తనిఖీలు చేశామని చెప్పారు. అదేవిదంగా వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించి వాహనం నడపడంతో అందులోని ప్రయాణికుల కు ఇబ్బంది కలిగించే అవకాశం ఉందన్నారు. మద్యం సేవించి బండి నడపడం వల్ల ఘోర ప్రమాదాలు జరగడంతో పాటు విలువైన ప్రాణాలు సైతం పోయే అవకాశాలు ఉన్నాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పోలీసులకు పట్టుపడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# వ్యక్తిపై ట్రాక్టర్ తీసుకువెళ్లాడంతో మృతి!

**కొడంగల్ జనవరి 20 ప్రజా జ్యోతి న్యూస్** వ్యక్తిపై ట్రాక్టర్ దూసుకెళ్లిన సంఘటనలో కోడంగల్ పురపాలిక పరిధిలోని ఐనన్పల్లి గ్రామానికి చెందిన పకిరప్ప (50) మృతి చెందాడు. కొడంగల్ ఎస్సై జీవి. సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. కొడంగల్ మండల పరిధిలోని ఐనన్పల్లి గ్రామానికి చెందిన పకీరప్ప మంగళవారం అల్లుడు ఆనంద్ తో కలిసి గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో కరిగేట పనులు చే స్తున్నారు. పనులు చేస్తున్న క్రమంలో ట్రాక్టర్ కరిగేటలో ఇరుక్కుపోయింది. ట్రాక్టర్ ను బయటకు తీసేందుకు బెల్టు అవసరం ఉండగా మామ పకీరప్ప బెల్టును తీసుకొచ్చాడు. కరిగేటలో నుంచి ట్రాక్టర్ ను తీసేందుకు నీటిని తీస్తుండగా అల్లుడు అనంద్ నిరక్ష్యంతో ట్రాక్టర్ ను ఒక్కసారిగా రివర్స్ తీయడం తో పకిరప్ప పైకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో పకీరప్ప అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య రాములమ్మ భర్త పకీరప్ప మృతిపై అనుమానం ఉందని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీవి. సత్యనారాయణ తెలిపారు.

# దివ్యాంగులకు ఉచిత సహాయక పరికరాలు

## -జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 20( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025--26 ఆర్థిక సంవత్సరానికి గాను దివ్యాంగులకు ఉచితంగా బ్యాటరీ వీల్ చైర్లు, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్స్, డిగ్రీ విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, ట్యాబ్‌లు, హియరింగ్ ఎయిడ్స్ పంపిణీ చేయనుందని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని అర్హత గల దివ్యాంగులు https://tgobmms.cgg. gov.in వెబ్ సైట్ లో జనవరి 30, 2026లోపు అన్ని ధ్రువపత్రాలతో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖా స్తుల ను జిల్లా ఎంపిక కమిటీ పరిశీలించి నియమ నిబంధనల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేస్తారని వివరించారు.

# ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన సర్పంచ్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 20 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో శివాలయం,మస్జీద్,చర్చి,వివేకానంద దెగ్గర ఐమాక్స్ లైట్లను సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్లు ప్రారంభించారు. చౌడాపూర్ మండల కేంద్రంలో నూతన సర్పంచ్ రావడంతో గ్రామానికి వెలుతురు వచ్చింది అని గ్రామస్తులు తదితరులు అభినందించారు. చౌడాపూర్ గ్రామానికి అభివృద్ధి వైపే తీసుకెళ్లడం నా లక్ష్యం సర్పంచ్ నవీన్ ఉప సర్పంచ్ రాజు అన్నారు. చౌడాపూర్ మండల కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,వార్డు మెంబర్స్ భరత్ కుమార్,రాంచంద్రి,పరిగి నర్సింలు ,స్వరూప ప్రభు,జ్యోతి తొంబ చెన్నయ్య,మిద్దె సతమ్మ ప్రభు,జ్యోతి మల్లయ్య, శ్రీను ,ఉమాపతి రెడ్డి,సన్నాసి కృష్ణయ్య, రాము,మణికంఠ,పరిగి శ్రీకాంత్,కర్ణాకర్,ఎం ప్రసాద ్,గోపాల్,శ్రీను,రషీద్,ప్రభు,అమ్మాపూర్ మహేష్,ఉస్మాన్, ఇస్మాయిల్,ఇమ్రాన్,నరేష్,చింటూశ్రీను చందు,తదితరులు పాల్గొన్నారు.

